# చర్చలు కాదు.. తక్షణ నిర్ణయాలు తీసుకోవాలి: దేవీప్రసాద్

**విశ్వంబర, హైదరాబాద్ :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ మరోసారి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మాజీ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. సెప్టెంబర్ 21 న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు మళ్లీ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం కాలయాపనలో భాగమేనని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు ముఖ్యమంత్రికి అనేక సందర్భాల్లో ఉద్యోగుల ముఖ్యమైన డిమాండ్లను వివరించి, విజ్ఞాపనలు ఇచ్చారు . ఇన్ని దఫాలుగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన తర్వాత కూడా మళ్లీ అదే విషయాలను చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. "ఇక చర్చలు కాదు.. నిర్ణయాలు కావాలి" అని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.




పీఆర్సీ నివేదిక సెప్టెంబర్ 15 రోజు వస్తుందని చెప్పి మళ్లీ ఈ నెలాఖరులో వస్తుందని ప్రభుత్వం మాట మార్చడం ద్వారా తన వైఖరిని స్పష్టం చేసింది.

పీఆర్సీ నివేదిక లేకుండా ఉద్యోగుల సమస్యలపై చర్చలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐదు విడతలు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యంపై ( డి ఏ ) కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం నాన్చివేత ధోరణిని కొనసాగిస్తోంది.

సీపీఎస్ రద్దుపై హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ కమిటీ ఏర్పాటు చేయడం వెనుక కారణం ఏమిటో ఉద్యోగులకు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల పథకం పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం, పెన్షనర్ల బకాయిల విడుదల విషయంలో ఎప్పటిలాగే హామీలు, కాలయాపన కొనసాగడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని దేవీప్రసాద్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఉద్యోగుల పక్షాన పోరాడుతున్న ఉద్యోగుల జాక్‌పై క్షేత్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం అయ్యే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ఉద్యోగుల సమస్యలను కూడా నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా తగిన సమాధానం చెబుతారని అన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని, కాలయాపనకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు.పరిపాలన సంక్షోభం రాకుండా ఉండాలంటే సీఎం నేరుగా చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం...



## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**విశ్వంభర, ఎల్బీనగర్ :** మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణవాది, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలు ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలన్నదే కొండా లక్ష్మణ్ బాపూజీ ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ కోసం తన స్వగృహమైన జలదృశ్యాన్ని సైతం ఉద్యమానికి అంకితం చేసిన బాపూజీ త్యాగం, దూరదృష్టికి నిదర్శనమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో బాపూజీ ఆశించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనపై సమాజం మరోసారి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కన్వీనర్ కర్నాటి ధనంజయ, బీసీ సమన్వయ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాంనేత, ఈశ్వరమ్మ యాదవ్ , పెద్ది జగదీష్ , జ్ఞానేశ్వర్, వెంకన్న, అశోక్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని అదృశ్యం



**విశ్వంభర, ఎల్బీనగర్ :** విద్యార్థిని అదృశ్యమైన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీ ఎస్ వి ఎస్ నగర్ లో నివాసం ఉండే ఖుషి ఏ. బుప్తా(21) సి ఏ చదువుతున్నది. ఈ నెల17 వ తేదీన సాయంత్రం 6:00 గంటలకు ఖుషి ఏ. బుప్తా తన కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమె సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉంది.స్నేహితులు, బ ంధువుల ను ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాధుని నవరాత్రి పూజలు



**విశ్వంభర, మీర్ పెట్ :** అయోధ్య నగర్ కాలనీ యందుగల కమ్యూనిటీ హాల్ 15 సంవత్సరాల గణనాథుని నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కాలనీవాసులందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పాటలు ,నృత్యాలు, ఆటలతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అరుణ, వరలక్ష్మి, విజయలక్ష్మి, మంజుల, సరిత, సంగీత, శాలిని, శైలజ, రోజా, కూర రమ, శిరీష, బళ్లారి పద్మజ, వేముల అలివేలు, సరిత, చంద్రకళ, జయమ్మ, సునీత, అనసూయ,అఖిల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**విశ్వంభర, మహేశ్వరం :** మహేశ్వరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి మండల విద్యాధికారి ,మండల అభివృద్ధి అధికారి, వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందం వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులలో ఒకరైన శ్రీ బళ్లారి శ్రీనివాసులు ఫిజికల్ సైన్స్ ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శారదమ్మ , మండల విద్యాధికారి డాక్టర్ కష్ణ నాయక్ , ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, బాల కుమార్ , ఉపాధ్యాయ సంఘాల నాయకులు జానకిరామ్, ఆనంద్ కుమార్, మధుసూదన్ రెడ్డి, మహేష్, పాండు నాయక్, సూర్య నాయక్, బుగ్గ రాములు, శ్రీనివాసులు, వసంత కుమార్, యుగంధర్ రెడ్డి, బాలీశ్వర్, నిరంజన్, కృష్ణయ్య, కథలయ్య, శ్రీధర్ , సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలంలో సమృద్ధి దామెరా కూచిపూడి నృత్య ప్రదర్శన

**విశ్వంభర, మేడ్చల్ :** మల్కాజిగిరికి చెందిన శ్రీ దుర్గా నృత్యకళానిలయం ఆధ్వర్యంలో నృత్య గురువు ఎ ఎంన్ శ్రీదేవి శిక్షణలో సమృద్ధి దామెరా సింహాచలం దేవస్థానంలో నిర్వహించిన కూచిపూడి నృత్య మహోత్సవంలో పాల్గొని తన నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో కూచిపూడి ప్రదర్శన ఇవ్వడం విశేషంగా నిలిచింది. ప్రదర్శన అనంతరం కళాకారులకు ప్రశంసా పత్రాలు , జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.






కొత్తపేట మోహన్ నగర్ లో నీ ఆపన్న హస్తం ఫౌండేషన్ ఫౌండర్, అధ్యక్షుడు చికోటి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాధుని నవరాత్రి ఉత్సవాలకు వి 3 ఛానెల్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా కాచం సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ ను శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. (విశ్వంభర,కొత్తపేట)



సత్యా నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో టైగర్ శివ అమ్మ దశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వి 3 ఛానెల్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా కాచం సత్యనారాయణ. (విశ్వంభర, కొత్తపేట)

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**విశ్వంభర, చైతన్యపురి :** గణేష్ సురక్ష సంకల్ప్-2026 కార్యక్రమంలో భాగంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు, చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సైదులు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సాయి నగర్ , ద్వారకా నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి మండపాల నిర్వాహకులు, మహిళలు, యువత, భక్తులు మరియు స్థానిక ప్రజలకు సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత మరియు డిజిటల్ భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసపూరిత పద్ధతులను ఉపయోగించి ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించినట్లు ఇన్‌స్పెక్టర్ కె. సైదులు తెలిపారు.ముఖ్యంగా పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో మోసాలు, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్ల ద్వారా మోసాలు, కేవైసి అప్‌డేట్ పేరుతో మోసాలు, ఓ టి పి మోసాలు, ఫేక్ లింకులు, క్యూఆర్ కోడ్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు మరియు డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని , ఏటీఎం వివరాలు ఓటీపీల సమాచారం ఎవ్వరికి ఇవ్వరాదని తెలిపారు.

ముఖ్యంగా ఆర్థిక మోసం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి పోలీస్ స్టేషన్ డీఐ వెంకటేష్, ఎస్ఐ శివ నాగ ప్రసాద్, కమిషనరేట్ నుంచి ఎంపికైన సహచరులు , చైతన్యపురి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

**విశ్వంభర, మిర్యాలగూడ రూరల్ :** రైతు పథకాలు, మద్దతు ధర, ఎరువులు, పంట రుణాలు తదితర ప్రభుత్వ వ్యవసాయ సేవలు, పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం. రుషేంద్రమని తెలిపారు. రైతుల సౌకర్యార్థం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక ఫార్మర్ ఐడీ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫార్మర్ ఐడీ నమోదు చేసుకునేందుకు రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ తీసుకుని సమీపంలోని రైతు వేదికలోని ఏఈఓలను లేదా మీసేవ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలను రైతులకు మరింత సులభంగా అందించేందుకు ఫార్మర్ ఐడీ నమోదు కీలకమని ఎం. రుషేంద్రమని పేర్కొన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకునేలా ఏఈఓలు పార్వతి, నాగయ్య సమన్వయంతో రైతులకు అవగాహన కల్పిస్తూ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్‌లో పాల్గొని ఫార్మర్ ఐడీని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం. రుషేంద్రమని కోరారు.

## టీబీ రహిత జిల్లాగా నారాయణపేటను తీర్చిదిద్దాలి : కలెక్టర్

**విశ్వంభర, నారాయణపేట ప్రతినిధి :** జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి సకాలంలో పరీక్షలు నిర్వహించి, సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయడమే టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ఆధ్వర్యంలో పీహెచ్‌సీలు, ఎంపీహెచ్‌సీలు,



ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పరీక్షలు విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 54,684 మందికి ఛాతీ పరీక్షలు, ఎక్స్‌రే స్క్రీనింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి, వారికి తప్పనిసరిగా టీబీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వంద శాతం స్క్రీనింగ్ పూర్తి చేసి, టీబీ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో అవసరమైన వాలంటీర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు టీబీపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు వైద్య, పంచాయతీరాజ్, విద్య, కార్మిక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్ర మోహన్, జిల్లా టీబీ అధికారి, డీవైఎస్ఓ, డీఈఓ, డీపీఓ, జిల్లా కార్మిక అధికారి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవం సమాన అవకాశాలతో జీవించాలన్నదే కొండా లక్ష్మణ్ బాపూజీ ఆకాంక్ష

### - డా.కాచం సత్యనారాయణ

**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఆత్మగౌరవం సమాన అవకాశాలతో జీవించాలన్నదే కొండా లక్ష్మణ్ బాపూజీ ఆకాంక్ష అని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా కాచం సత్యనారాయణ అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణవాది, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం తన స్వగృహమైన జలదృశ్యాన్ని సైతం ఉద్యమానికి అంకితం చేసిన బాపూజీ త్యాగం, దూరదృష్టికి నిదర్శనమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో బాపూజీ ఆశించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనపై సమాజం మరోసారి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురేందర్, బొమ్మ రఘురాంనేత, పాల్గొన్నారు.

## రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దాము మహేందర్ యాదవ్



**విశ్వంభర, ఎల్బీనగర్ :** హైదరాబాద్ మార్కెట్ డైరెక్టర్ నెలపాటి రామారావు జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాము మహేందర్ యాదవ్ మాట్లాడుతూ నెలపాటి రామారావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు శ్రీనాథ్, సురేష్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, వేములయ్య గౌడ్, శ్రీనివాస్, భవాని, శ్రీకాంత్, పృథ్వీ చౌదరి పాల్గొన్నారు.



చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఈశ్వర్ గుప్త ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆర్కే పురం డివిజన్ కన్వీనర్ ఋక్క రమేశ్. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు. (విశ్వంభర, చైతన్యపురి)

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
ప్రజా "విశ్వంభర" తెలుగు దిన పత్రిక
ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108